శ్రీరస్తు.

# సర్వేశ్వరశతకము.

ఇది

భగవద్భక్తులకత్యంతోపయుక్తంబగునటుల

చేబ్రోలుగ్రామనివాసులును

అల్లమరాజు సుబ్రహ్మణ్యకవిగారికిఁ బుత్రులునగు

రంగశాయికవిగారిచే

రచింపఁబడినది.

ANDHRA BHASHA NILAYAM, NAMPALLY, HYD-A.P.

పీఠాపురము

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపఁబడి ప్రకటింపఁబడియె.

1913.

వెల రు 0-2-0 లు.

# సర్వేశ్వరశతకము.

## ధ్యానము.

శ్రీమత్సర్వజగత్తులందుఁ బరిపూర్తిన్ నిండి నైజప్రభన్
సోమార్కప్రముఖగ్రహంబులఁ గడున్ శోభిల్లఁగాఁ జేయుచున్
వ్యామోహంబుల నేమియుం గనక సర్వాంతస్థచిచ్ఛక్తి వీ
వై మేల్గూర్చుచు నున్ననిన్ను మదిలో ధ్యానింతు సర్వేశ్వరా.

మ. శివుఁ డంచున్ మది నెంచి కొందఱుజనుల్ సేవించువా రైరి వి
ష్ణు వటంచున్ నిను నమ్మి కొందఱునరుల్ స్తోత్రంబు గావింతురా
ర్యవరుల్ గొందఱు నిన్ను నెంతురు పరబ్రహ్మంబ వంచున్ సమ
స్త విశేషంబులు నీవె యౌదు వనుచున్ శ్లాఘింతు సర్వేశ్వరా. 2

శా. నీ కొక్కండును వైరి లేఁడు సఖుఁడు న్వేరొండు లేకుండెఁగా
లోకంబం దొకచోట నుండుటయు నాలోచింప నీ వొక్కచో
లేకుంటన్ విన లేదు సర్వమును నీలీలం దగెన్ గాన ని
న్నేకాలంబునఁ గొల్తు నన్నుఁ గృపతో నీక్షింపు సర్వేశ్వరా. 3

శా. మానాచ్ఛాదనముం బొనర్చుటకు సంభావింప జీర్ణాంబరం
బైనన్ జాలు వసింపఁ బర్ణసదనం బైనన్ సుయోగ్యం బగున్
గానన్ రమ్యపటంబులున్ సురుచిరాగారంబు లిం కేల నీ
ధ్యానంబే రచియింపుచున్ నిరతమున్ హర్షింతు సర్వేశ్వరా. 4

మ. పశుసంరక్షణ మాచరించుటకు గోపాలుండ వై వానిక
ర్కశబాధల్ దొలఁగించి బ్రోచితివి నీరక్షావిధం బెట్టిదో

దశకంఠాదుల సంహరించి దివిషద్వ్రాతంబుఁ గాపాడి తా
ర్తశరణ్యుండవు నీవు గాన నిను నారాధింతు సర్వేశ్వరా.

మ. భగవద్గీతలు నీమహామహిమనే వాలాయమున్ జెప్పెడున్
దగ మీమాంసయు మున్నుగాఁగలుగుశాస్త్రంబుల్ భవత్తత్త్వమే
పొగడున్ మంత్రములుం దపంబులు జపంబుల్ నీప్రభావంబుచే
నెగడున్ గావున నిన్ను నమ్మి కొలుతున్ నిత్యంబు సర్వేశ్వరా. 6

మ. తలఁపన్ దారువులందు నగ్నివలె నంతర్యామివై సర్వదే
హులయందున్ నివసించుచుంటివి మనుష్యుల్ మూఢులౌ వారు నిన్
దెలియన్ జాలరు జ్ఞానియొక్కఁడెఱుఁగున్ నీతత్త్వమున్ జిత్తని
శ్చలుఁడై నీమననం బొనర్చుకతనన్ సర్వజ్ఞ సర్వేశ్వరా. 7

స్తోత్రము.

శా. మాయారూపముతోడ మేఘములు నీమాహాత్మ్యమున్ దెల్పు
దోయంబుల్ వెదజల్లుచున్ సకలజంతుశ్రేణికిన్ జీవనం [చున్
స్థాయిత్వం బొనగూర్చుచుండె నహహా! సర్వప్రపంచంబు నీ
వే యైయుంటివి నిన్నెఱుంగఁగ వశంబే మాకు సర్వేశ్వరా. 8

మ. నిగమంబుల్ మఱి యాగమప్రకరముల్ నిన్ శేషోక్తిసంజాలకే
మగిడెన్ గావున నేరు జాలరు భవన్మాహాత్మ్యమున్ దెల్పఁగన్
జగముల్ నీవె సృజింపఁ బెంపఁగను నాశంబూన్ప శక్తుండవె
ట్లుగ నిన్నుం దెలియంగ నేర్తు నను మూఢుంబ్రోవు సర్వేశ్వరా. 9

మ. తరుజాలంబులకున్ సుమావళులచేతన్ బల్లవస్ఫూర్తిచేఁ
గరమున్ శోభ వహింపఁ జేయుచు విహంగశ్రేణికుత్సాహముల్
బరగన్ జేసి కలస్వనంబు లొసరన్ బల్కింప నౌశక్తి నీ
కరుణం గాదె వసంతుఁ డొందెను నిరాకారాఖ్య సర్వేశ్వరా. 10

క. కమలాప్తుండు భవన్మహామహిమచే గాటంపులోకాంధకా
రముఁ బోఁగొట్టి పగళ్లు చేసెడిసమర్థత్వంబుఁ బ్రోషించెఁగా
కుముదాప్తుండు భవన్మహత్త్వమున వెల్గుల్ గూర్చుచున్ రాత్రులం
దముగాఁ జేయుసమర్థతం బొరసె మింటన్ నిల్చి సర్వేశ్వరా. 11

శా. నీయాజ్ఞం గనియే కదా జలధి దా నిత్యంబు ఘోషించువాఁ
డై యున్నన్ మఱి హద్దు మీఱఁడు లవం బైనన్ దదంతర్గతం
బౌయౌర్వాగ్నియు మీఁదికిన్ జనక లోనై వెల్గుచుండెన్ జగ
చ్ఛ్రీయోదాతవు నీవె కావున నినున్ సేవింతు సర్వేశ్వరా. 12

మ. లయకాలంబున నెల్లలోకములు వీ్రలన్ సృష్టికర్తృత్వ మ
త్యయముం బొందఁగఁ బంచభూతములుతన్మాత్రంబులై యుండ స
వ్యయతేజోనిధి వైనసీ వొకఁడవే యాపై మహాజ్యోతి వీ
వయి యేకాకృతి నుందువో సకలలోకాధార సర్వేశ్వరా. 13

మ. సుగతిన్ గోరుచు రూపశూన్యుఁడ వటంచున్ నిర్గుణోపాసకుల్
సగుణోపాసకు లైనవారలు సమంచద్రూపయుక్తుండ వీ
వగుచున్నా వనిసన్నుతించెదరు నీ వారీతి నెవ్వారిధ్యా
నగతం బెద్దియొ యద్దియే యగుచు నున్నావోయిసర్వేశ్వరా.14

మ. చలి బాధించుట శీతకాలమున గ్రీష్మంబందుఁ దీక్ష్ణాతపం
బులచే దుస్సహ మైనగొప్పవడగాడ్పుల్ లోకపీడాకరం
బులుగా నుండుట బావులందు సలిలంబుల్ దుర్లభం బౌట నీ
వలనన్ గాదె పొసంగుచున్నవి తలంపన్ దేవ సర్వేశ్వరా. 15

మ. నదులెల్లన్ జలరాశిఁ జేరుకొనుచందానన్ మనుష్యోత్తముల్
మది నేదేవతకై నమస్కృతులు నేమం బొప్పఁ గై వారముల్

గదియం జేయుదు రానమస్కృతులు నాకై వారముల్ నీకెయా
గదరా యెంతటివారు నిన్నుఁ దెలియంగా లేరు సర్వేశ్వరా. 16

మ. మునులున్ యోగులు నిన్ను నెమ్మనమునన్ బొల్పొందఁగా నిల్పి ము
క్తినె తా మందఱుఁ గోరుచుండి గురుభక్తిశ్రద్ధలన్ నిత్యము
స్మరణధ్యానము లాచరించుచు మహానందానుసంధానశ
క్తిని గైకొందురు నీకృపామహిమఁ గాదే దేవ సర్వేశ్వరా. 17

మ. సుమముల్ గొన్ని ఘనంబులై* పరిమళించున్ గొన్ని సౌరభ్యశూ
న్యములై యుండును గొన్ని పండ్లు జనులానందింప మాధుర్యవం
తములై యుండును గొన్ని పండ్లు కటుతిక్తత్వామ్లతల్ బొందుస
ర్వము నీవై యిటు జేయుచుందు వనిసంభావింతు సర్వేశ్వరా. 18

మ. మనుజుం డొక్కఁడు బుద్ధిమంతుఁడయి సంభావించు నొప్పొందుచుం
డును వేరొక్కఁడు శుద్ధసాత్వికగుణుండున్ ధైర్యవంతుండునై
తనరున్ వేరొకరుండు కోపరసయుక్తస్వాంతుఁడై యుండుఁ గా
వున నిల్లాట భవద్విలాస మని నిన్ భావింతు సర్వేశ్వరా. 19

మ. మును సద్భావులు పాండవుల్ వనములో భూరిశ్రమంబొంది దు
ర్జనుఁడై నట్టిసుయోధనున్ గెలిచి ధర్మం బేమియుం దప్ప క
త్యనురాగంబున రాజ్య మేలిరి భవత్కారుణ్యసంప్రాప్తిచే
నిను వర్ణింపఁగ శక్యమే యెవరికేనిన్ దేవ సర్వేశ్వరా. 20

మ. రతనంపుంగమి కెన్నఁగా మనికియై రత్నాకరుం డున్నప
ద్ధతిగా నీవు సమస్తతేజములకున్ స్థానంబవై యుండి యు
చ్చితమస్ఫూర్తి జగంబు లెల్లను బ్రకాశంబొందఁగాఁ జేయుచుం
డితి వత్యద్భుతమైవిభాసిలుఁ గదా నీచర్య సర్వేశ్వరా. 21

మ. తనయుల్ దమ్ములు దల్లిదండ్రులునుభార్యల్ మున్నుగాఁగల్గువా
రినిఁ గన్నంతనె ప్రేమనొందుచును సంప్రీతిన్ విలోకించుచుం
డును మర్త్యుం డీకఁ దాను దొల్లిట నెవండో యిట్లుగా నేలఁబు
ట్టెనో లేశం బెఱుఁగండు నీమహిమ వాటిల్లంగ సర్వేశ్వరా. 22

శా. కాకం బార్చుట కప్పగూయుటయుఁజిల్కల్ చక్కఁగాఁబల్కుటల్
కేకుల్ కేకలు వేయుటల్ ద్విరదముల్ ఘీంకారముల్ సేయుటల్
వీఁకన్ సింహము బొబ్బరించుటయుఁ బృథ్విన్ వివిధభేదస్వర
స్వీకారంబుల కెల్లఁ గారణము నీవే యౌదు సర్వేశ్వరా. 23

శా. నీలం బై యతినిర్మలం బయి ప్రభానీకంబుతోఁ దారకా
జాలంబుల్ గ్రహమండలంబులు విభాస్వచ్ఛింశుమారాశ్రియ
ప్రాలంబంబున నిల్వఁ దేజరిలునభ్రం బెంతయున్ నీమహా
లీలం దెల్పుచునుండె నెల్లజగము లెమ్మెచ్చంగ సర్వేశ్వరా. 24

మ. యముఁ డెల్లప్పుడు ప్రాణికోటి కగుధర్మాధర్మముల్ వేర్పఱిం
చు మహత్త్వంబును బూనుచుండుట పయస్తోయప్రభేదప్రకా
రము హంసంబు వహించుచుండుటయు నీరాజత్ప్రభావంబుచే
నమరెన్ గా కెటుగల్గు సర్వభువనౌఘాపూర్ణ సర్వేశ్వరా. 25

మ. పురుహూతుండునుమున్నుగాఁ గలుగువేల్పుల్ స్వర్గలోకంబునన్
గరమున్ గాంతలతోడఁ గూడుకొనిభోగంబుల్ రహిం బొందుచుం
దురు నీమాయ గడల్కొనంగనె కదా దుర్మోహులై రందఱున్
బరతత్వంబవు నిన్నెఱుంగరు పరబ్రహ్మంబ సర్వేశ్వరా. 26

మ. అల యాదిత్యమయూఖజాలములయం దత్యుష్ణతావాప్తియున్
జలజాతారికరాళియం దతులమౌ శైత్యంబునుం గూర్చి లో

కులకున్ సౌఖ్యముఁ గల్గఁజేసితివి నీకున్ మ్రొక్కెదన్ నిత్యమున్
దలమా నాకు నినున్ నుతింప సకలాంతర్యామి సర్వేశ్వరా. 27

మ. చెఱకుంబానకమందుఁ గొందఱికి సుక్షీరంబులం దెన్నఁ గొం
దఱికిన్ మాక్షికమందుఁ గొందఱికి సద్ద్రాక్షాఫలంబందుఁ గొం
దఱికిన్ జిహ్వలు వేఱుగా నగుటఁ గాదా తద్రుచుల్ వేఱుగా
నెఱుఁగన్ జేసితి వాక్కైననగునే యీక్షింప సర్వేశ్వరా. 28

మ. యమునాశైవలినీజలంబులకు నైల్యం బొందఁగాఁ జేసి యా
సుమనశ్శైవలినీజలంబుల కొగిన్ శుభ్రత్వముం గూర్చి యే
కముగా రెండుప్రవాహముల్ నడపి లోకంబుం బవిత్రంబుఁ జే
యుమహాత్ముండవు నీవ కావె మదిలో నూహింప సర్వేశ్వరా. 29

శా. భృంగశ్రేణులు పద్మమధ్యగతమాధ్వీకంబులం గ్రోలుఁ జ
క్రాంగంబుల్ మఱి తమ్మితూండ్లు దిను నిట్లాహార మేర్పాటుసే
యంగా నయ్యది యేకవస్తుజనితం బైనన్ శరీరంబునన్
రంగుల్ వీనికి వేఱు లౌట యిది చిత్రం బయ్యె సర్వేశ్వరా. 30

శా. నీటం బుట్టుచు నీటిలో మెలఁగుచున్ నీరంబులే గ్రోలుచున్
మీా ఛామీాల తెఱంగుఁ జూచిన నొగిన్ మేఘంబునం బుట్టి నా
నాటం బాటిలునింద్రగోపములచందంబున్ విలోకించినన్
సూటిన్ నీ వొనరించుసృష్టి యరుదై శోభిల్లె సర్వేశ్వరా. 31

శా. గోవుల్ వత్సలఁ గన్నయంతటనె కన్గొంచున్ దృఢం బైనప్రే
మావిష్కారము గాఁగ వానిమెయి జిహ్వాగ్రంబుతో నాకుచున్
బ్రోవంజూచుచు క్షీరముల్ గుడిపి యంబోయంచు వెన్ వెంటరాఁ
బోవుం గావున నీవిలాస మిదియై పొల్పొందు సర్వేశ్వరా. 32

శా. పూరిన్ మేయుచుఁ గానలోఁ దిరిగి పెంపుం గాంచు చున్నట్టివి
స్తారోదారమృగాళికైన ఘనసౌధంబందు వర్తించు సు
శ్రీరాజన్యుల కైనఁ గాని యెపుడున్ క్షేమంబులం గూర్ప నా
ధారంబైతివి నీవె యంచు నిను నాత్మం గొల్తు సర్వేశ్వరా. 33

శా. భూమిన్ విత్తనముల్ మనుష్యుఁ డిడినన్ మొల్పించితద్రక్షకై
యామిన్ దన్ జలవృష్టులం జొనిపి సస్యాదుల్ ఫలింపించి లో
కామోదం బొనఁగూర్చుచుంటి విటు లత్యంతానుకూలుండ వై
నీమాహాత్మ్యముఁ బేర్కొనంగ దరమా నే మాకు సర్వేశ్వరా.34

శా. వీఁకం బొల్చునిశాటులన్ దునిమి యుర్వీభారమున్ మాన్పి య
స్తోకం బైనకృపారసంబున జనస్తోమంబులం బ్రోవ నీ
వే కావే యఖిలావతారముల ఠీవిం బూనినా వందుచే
నీకన్నన్ మఱి రక్షకుల్ వెదకిన న్లేరింక సర్వేశ్వరా. 35

శా. స్థూలోపాధి నెసంగుహస్తులకు శక్తుల్ గొప్పవై యుండె న
స్థూలోపాధిని బొల్చుదోమలకు శక్తుల్ సైకమైయుండె ని
ట్లేలా చేతన మొక్కటైనను బలం బీరీతిగా నుండుటల్
నీలీలావిధ మిట్టిదే యని మదిన్ నే నెంతు సర్వేశ్వరా. 36

మ. అల దుష్టాళి నణంచఁగన్ బ్రతియుగంబందున్ మహాసాధుస
త్కులమం దుద్భవ మొంది శిష్టులవిపత్తుల్ బాయఁగాఁ దోలివా
రలసంరక్షణ మాచరించుచు నవార్యప్రేమచే నీవు భ
క్తులఁ బోషించుటకై రహిన్ బిరుదు గైకొన్నావుసర్వేశ్వరా.37

శా. నానాదేహములందు నీ వమరుటన్ నామంబులున్ రూపముల్
లోనై యున్నవి నీకుఁ గల్గె నవి యాలోచింపఁగా స్వచ్ఛ మా

పాసీయుం బ్రాక్కైన వేఱు లగుభూభాగంబులం దుండుటన్
దానిన్ వర్ణరుచుల్ పృథక్కు లగుచందం బొప్పు సర్వేశ్వరా.38

మ. దురితాత్ముల్ రచియించుపాపములయందుం దారతమ్యంబులం
బరిశీలించి తదర్హశిక్షల విధింపన్ దక్షిణాధీశునిన్
నరకంబం దధికారిఁ జేసితివి గాసన్ ధర్మముం గాంచునే
ర్పరయంగా నతఁ డొందె నీమహిమచే నౌఁ గాదెసర్వేశ్వరా.39

శా. వాణీనాథుఁడు సత్యలోకమునకున్ వాల్లభ్యముం బూని స
ద్వీణానాదవినోదముల్ గనుచుఁ బ్రీతిన్ మౌనులున్ దేవతా
శ్రేణుల్ ద న్నొగి నోలగింప సభలో సింహాసనాసీనుఁ డై
రాణింపం దగియుంట నీకరుణచేఁ బ్రాపించె సర్వేశ్వరా. 40

మ. అమరాధీశుఁడు సర్వసంపదలతా వై స్వర్గలోకాధికా
రముఁ గావించుచుఁ బ్రాణికోటిసుకృతవ్రాతంబుచే నై నభో
గము లొందించుచుఁ దన్ను వేలుపులమూకల్ గ్రేవలం గొల్వఁగా
సమరెన్ నీ వొసరించుచుంటనె కదా య ట్లాట సర్వేశ్వరా.41

శా. నీతేజంబె సమస్తప్రాణితతికిన్ నేత్రంబులం దుండి వి
ఖ్యాతం బై నప్రపంచ మెల్లను గనంగాఁ జేయుచుండెం గదా
నీతత్వం బది యెట్టిదో యెవరికేనిన్ గానరాకుండుటన్
ధ్యాతల్ నిన్ను నివాతదేశగతు లై ధ్యానింత్రు సర్వేశ్వరా. 42

మ. కకుబంతంబుల నుండి దిక్పతులు దిక్కాండంబు నీక్షించినీ
దుకటాక్షంబున నేలుచుండిరి సముద్రుండుం బయోజంతురా
శికి సంరక్షకుఁ డౌచు వానిని స్వకుక్షిం బూనుచుండెన్ భవ
త్సుకృపావాప్తినె యట్టిశక్తులు వహింతు ర్వారు సర్వేశ్వరా. 43

మ. అలయంభోధి మథించువేళ నుదయం బైనట్టిహాలాహలం
బిలపైఁ బర్వి విపత్కరం బగుచు బిట్టేర్చంగ నీ వప్డు నే
ర్పలరన్ దానిని మ్రింగి లోకసముదాయంబున్ గడుంబ్రోచితోఁ
దెలియంజాలను నీమహత్తు నిను భక్తిం గొల్తు సర్వేశ్వరా. 44

మ. అనలుం డెల్లపుడున్ భవన్మహిమచే నైనట్టితేజంబుఁ గై
కొని భాసిల్లుచు శీతకాలమునఁ గాఢోష్ణస్థితియాశీతబా
ధను బోఁగొట్టుచు నెల్లవారలకు నత్యంతోపయుక్తుండుగా
నౌనరే నీవె ప్రపంచరక్షకుఁడ వై యున్నావు సర్వేశ్వరా. 45

శా. ఏకాలంబున నెద్ది యెట్లు లగునో యెవ్వారికిన్ శక్యమే
వాకుర్వన్ నరుఁ డొక్కకార్య మొనరింపంబూన వేఱొక్కటై
చేకూరం దగుచుండుఁ గావున దయాసింధుండ వౌనీవె ప్ర
జ్ఞాకౌశల్యముచేతఁ గూర్తు వటులన్ సర్వంబు సర్వేశ్వరా. 46

మ. పరుసం బంటినతోడనే యినుమొగిన్ బంగారమౌరీతి నీ
కరుణాదృష్టి యొకింత యైనఁ గదియంగా నెట్టిమూఢాత్ముఁడున్
బరమజ్ఞానసమన్వితుం డగుచు నిన్ భావించుచుండున్ నిరం
తరమున్ దీనశరణ్య ఘోరదురితధ్వాంతార్క సర్వేశ్వరా. 47

మ. పదునాల్గైనజగంబులం బరగునీబ్రహ్మాండమున్ నీవు నీ
యుదరంబందు భరించుచుంటివి మహాయోగీశ్వరుల్ గాని నీ
పదమున్ గానఁగ లేర దెట్టిదియొ యెబ్భంగిన్ విభాసిల్లుచు
న్నదొ నే నెట్లు లెఱుంగఁజాలుదు ననంతా దేవ సర్వేశ్వరా. 48

శా. భూమీపాలుఁడు నీస్వరూపమున నే పొల్పొందఁగా నుద్భవిం
చై మాతంగతురంగవాహనశతాంగానీకసంపన్నుఁ డై

నీమాహాత్మ్యముచేతనే ఖలుల దండింపన్ సమర్థుండు నో
స్వామీ నీదయ గల్గినన్ సకలమున్ సంధిల్లు సర్వేశ్వరా. 49

మ. పలుకుల్ వేయి వచింప నేటికిఁ బరబ్రహ్మంబ వీ వెల్లప్రా
ణులకున్ వానిహృదంతరాళములయందున్ నిల్చి జ్ఞానస్మృతుల్
గలుగన్ జేయుచు నుండి వానికి నహంకారం బొనంగూర్చి మో
హాలతం బన్నితి వైంద్రజాలికునివిద్యంబోలె సర్వేశ్వరా. 50

## ఉపదేశము.

మ. అరిషడ్వర్గము గెల్చి పిమ్మట ముముక్షాన్వితుఁడై యుండి భో
గరతిన్ వీడి శమాదికంబు లగుషట్కం బొంది జీవాత్మకుం
బరమాత్మైక్య మొనర్పఁ బూని మదిలో భావించినన్ ముక్తి చే
కురునంచున్ వచియింతు సంసృతివిముక్తున్ జేయు సర్వేశ్వరా.51

మ. బ్రతుకున్ నమ్ముచు బుద్బుదప్రతిమమై వర్తిల్లుదేహంబె శా
శ్వతికం బంచును మూఢులెల్లఁ బరతత్త్వజ్ఞాన మొక్కింతయున్
మతిఁ దర్కింపక దుష్టతం బొరసి దుర్మార్గక్రియల్ సేయఁగా
జతనంబున్ రచియింపుచుందురు దురాశాసక్తి సర్వేశ్వరా. 52

మ. తొలి బాల్యంబున బాలురం గదిసి యెంతో సంతసం బొంది యా
టల నాడున్ మఱి యౌవనం బుదయమౌటన్ స్త్రీరతుండై ప్రవ
ర్తిలు నానాటికి వార్ధకం బొనరఁగా దేహంబునందున్ వళీ
పలితంబుల్ గని కుందు నిన్ దెలియఁ డెవ్వండైన సర్వేశ్వరా.53

మ. ధన మొక్కింతయుఁ గల్గెనేనిఁ గడుమోదంబొందుచున్ భక్ష్యముల్
మునుగానైనవి మెక్కి కాయముఁ గరంబుం బెంచి మత్తిల్లి దు

ర్జనసంసర్గ మొనర్చి యాపిదప దుష్కార్యంబులన్ జేయఁబూ
నును మర్త్యుండు మదిం దలంపడు శరణ్యున్ నిన్ను సర్వేశ్వరా.54

మ. జననం బొందుట గిట్టుచుండుట పునర్జన్మంబులం బొందుటల్
తనపూర్వార్జిత మైనకర్మఫలముల్ దా నిష్ఠ భోగించుటల్
దనకుం దప్పకయుండుఁ గాన నిను నాత్మన్ నిల్పి ధ్యానించునా
తనికిన్ సంసృతిబంధమెల్లఁ దొలఁగున్ దర్కింప సర్వేశ్వరా.55

మ. ఒకఁ డత్యంతధనాన్వితుం డగుట వేఱొక్కండు ద్రివ్యంబునొం
దక దారిద్ర్యసమన్వితుం డగుటయుం దర్కింపఁగా వానిపూ
ర్వకృతంబై తగు కర్మరాజిఫలమే ప్రాప్తించి వర్తించె నం
టకు లక్ష్యం బగుచుండె సజ్జనశరణ్యా దేవ సర్వేశ్వరా. 56

మ. దయయున్ సత్య మహింసయుం గలిగి తత్త్వజ్ఞండునై యీషణ
త్రయసంవర్జన మాచరించుచు నవిద్యాత్యాగముం జేసి శాం
తియుతుండై మఱి సర్వభూతసమబుద్ధిం బూని నీయందు భ
క్తి యొకింతైనను గల్గుమానవుఁడు ముక్తిం గాంచుసర్వేశ్వరా.

మ. కనకంబందును లోష్టమందును సమాకారంబుగాఁ జూచుచున్
దను నిందించిన సన్నుతించిన సమానస్ఫూర్తి నాలించుచున్
ధనశాలిత్వ దరిద్రితానుగతుల న్మానావమానంబులన్
దనరన్ దుల్యతనొందువాఁ డగు సదానందుండు సర్వేశ్వరా. 58

మ. జలజంబుల్ రవికాంతి బర్విన వికాసం బొందుచున్నట్లు లు
త్పలముల్ చంద్రునికాంతి సోఁక వికచత్వం బొందుచందంబుగన్
వెలయంగా నిను నమ్మి కొల్చినతపస్విశ్రేష్ఠులున్ నీకృపా
కలనన్ మోక్షము నొందుచుందురు విరాగప్రాప్య సర్వేశ్వర

శా. భోగాసక్తులు గర్వసంయుతులు కోపుల్ దుష్క్రియాస్తోమసం
మోగాత్యంతపరాయణుల్ కలితమోహుల్ సత్యభాషాపరి
త్యాగుల్ భక్తివిహీనులుర్ నిను మదిర్ ధ్యానింపఁగాలేక దు
ష్ప్రాగల్భ్యాకరులై నటించెదరు పాపధ్వంస సర్వేశ్వరా. 60

మ. జనుఁ డెవ్వేళల ధర్మవర్తి యగుచుర్ సత్యంబు భాషింపఁగా
జనునాతండు శుభంబు లొందును హరిశ్చంద్రుండు సత్యంబుఁ ద
ప్పనివాఁడై తనయాపదల్ దొలఁగి పూర్వంబట్లుగా రాజ్యపా
లనముం జేసి యశంబు నొందె సురలెల్లర్ మెచ్చ సర్వేశ్వరా.

మ. పరపత్నీగమనం బొనర్చిన మహాబాధాసహాక్రాంతుఁడై
దొరలుర్ గౌతమపత్నిఁ గూడి సురనాథుం డంగవైకల్యముం
బొరసెర్ దన్మునిశాపకారణమునం బొల్పౌనశీతాంశుఁడుర్
గురుపత్నీగమనం బొనర్చి సకళంకుం డయ్యె సర్వేశ్వరా. 62

మ. జలగాశిం బ్రిభవించి పోవుశరగల్ చందంబునం గల్మిలే
ములు మర్త్యాళికిఁ గల్గుచుండును సుఖంబుల్ దుఃఖముల్ గూడ న
ట్టులనే కల్గును దా నెఱుంగఁడు విమూఢుం డెప్పుడుర్ నీదుమా
యలు గ్రమ్మంగను సర్వలోకపరిరక్షాసక్త సర్వేశ్వరా. 63

మ. ధనవంతుం డగుమానవుండు పెలుచర్ దట్టంబుగాఁ గూడఁ బె
ట్టిన యాద్రవ్యముఁ దా భుజింపక యొకండేర్ గోరినర్ వాని కీ
యనివాఁడై కడులోభి యైన నదియన్యాధీన మై పోవుచుం
డును దానర్ సుఖ మేమియుం గనఁడు దుష్టుండౌనుసర్వేశ్వరా.

మ. ధన మార్జించెడిచో శ్రమం బెనసి లబ్ధం బైనయావిత్తముం
గొని తద్రక్షణముం బొనర్చుటకుఁ బెక్కుల్ గానుపాయంబులుర్

మనుజుం డెన్నును దానిఁ జోరులు హరింపన్ దుర్వ్యథాక్రాంతుఁడై
తనరున్ నిర్ధనుఁడైనవాఁడె యగుపో ధన్యుండు సర్వేశ్వరా. 65

మ. మనుజుం డుద్భవ మైనతోడుతనె కామక్రోధలోభాదులున్
జననం బొందుననంతరం బతని కాశాపాశముల్ మానసం
బునఁ జుట్టంగను బీఁచుకాయపురుగుంబోలెన్ నిబద్ధాత్ముఁడై
పొనరున్ నిస్పృహుఁడైనవాఁడె సుఖమైపొల్పొందు సర్వేశ్వరా. 66

మ. వలరా జొక్కఁడు కామినీవరులపై వ్యాపించుచున్ మోహముం
గలుగన్ జేయు నటంచు లోకములు వక్కాణించు నట్లైనచో
వెల్లయంగా నతఁ డట్టిశక్తిఁ గన నీవే కారణం బంచు నేఁ
దలఁతున్ డెందమునందు భక్తజనబృందత్రాత సర్వేశ్వరా. 67

మ. తనకున్ స్వర్భువనాధిపత్య మది లబ్ధం [illegible]
ర్తనముం బొందవు సంతతంబును రహిన్ [illegible] నపత్రో[illegible]
డను గ్రీడించినమోహ మేమియును [illegible]బో[illegible] నే న[illegible]న్
నిను డెందంబున గొల్చి ముక్తిపదవిన్ [illegible]ందు సర్వేశ్వరా. [illegible]8

మ. అతిసౌఖ్యంబును మేను గోరు నిఁక జి[illegible]ల్ సద్రు[illegible]ల్ గోరు [illegible]
సితసౌరభ్యము నాస గోరు మఱి యక్షి[illegible]ద్వస్తున్ [illegible]సుం
కృతి నీక్షింపఁగఁ గోరుఁ గర్ణములు సద్గీ[illegible]నం గోరు
న్నుతపంచేంద్రియముల్ జయింపఁగఁ దగ[illegible]రా.

ANDHRA BHASHA NILAYAM ... NAMBALLY ...

మ. పులుగుల్ స్వోదరపోషణార్థము వనంబుల్ సొచ్చి [illegible]యల్ ఫలం
బులు భక్షించి క్షుధానివారణము నేర్పుల్ మీఱఁగాఁ జేసికోఁ
గలిగెన్ గాన స్వకుక్షిపోషణము లెక్కా తా ననేకప్రజా
దులఁ బోషించినవాఁడె యుత్తమగృహస్థుండెన్న సర్వేశ్వరా. 70

శా. దారిం బోవుచు నున్నపాంథులకు సత్రంబుల్ వినిర్మించి యా
హారంబుల్ సమకూర్చువారలును నీరాగారముల్ నిల్పి పా
ల్వారంగ౯ మధురోదకంబు లిడఁగా నౌవారు నెన్నంగ నీ
కారుణ్యంబునఁ గాంచుచుండ్రు శుభసంఘాతంబు సర్వేశ్వరా. 71

మ. నిను డెందంబున నిల్పి కొల్చినను వాని౯ బాపముల్ వొందకుం
డును సర్వాపదలుం దొలంగు శుభసందోహంబు ప్రాపించుచుం
డును మోక్షంబునకెన్నఁ బాత్రుఁడగుచుండు౯ గానని౯ వేఁడుకొం
చును చిత్తంబున నిల్పి కొల్తు నెపుడు౯ శుద్ధాజ సర్వేశ్వరా. 72

శా. ఈసంసారసముద్ర మెంతగలదో యీదంగ శక్యంబుగా
దాసల్ దీరవు మేరలేక మిగుల౯ వ్యాపించుచుండు౯ వృథా
యాసంబుం గనుచుండ్రు దేహులు స్వకర్మావాప్తవిత్తంబుతో
నే సంతుష్టిని బొందువాఁడు సుఖి యౌ నెల్లప్డు సర్వేశ్వరా. 73

శా. వాదంబుల్ రచియింపఁ గూడ దది యెవ్వారైన శాస్త్రంబుల౯
మోదం బొప్పఁ బఠించియైన గురువుల్ బుద్ధాత్ము లౌవార లెం
తే దర్శించినమార్గముం దెలిసి భక్తిశ్రద్ధతో దానియం
దే దృష్టి౯ నిలువంగఁ జేసినను ముక్తిం బొందు సర్వేశ్వరా. 74

శా. బోధం బుద్భవ మైనతోడనె మదంబు౯ లోభమోహంబుల౯
క్రోధాదుల్ నశియించు శాంతతయుఁ జేకూరు౯ సదా సత్యని
ష్ఠాధర్మంబులు గల్గు సర్వసమతాసంసిద్ధుఁడై యప్డు చే
తోధైర్యంబున నిన్ను గొల్చునతఁ డొందు౯ ముక్తి సర్వేశ్వరా.

మ. తనగేహం బిది యంచు నియ్యది నిజద్రవ్యం బటంచు౯ మది౯
దనవాఁడుం బయివా రటంచును విభేదంబు౯ నరుం డొందెడు౯

దన నైయుండెడివస్తు వొక్కటియునైనన్ లేదు చర్చింపఁగన్
దనమేనే తన కుండి తక్కదు గదా దైవంబ సర్వేశ్వరా. 76

మ. మృగజాలంబు మరీచికాసముదయం బీక్షించి నీరంబులం
జొగి విభ్రాంతిని బొందినట్లుగను దేహుల్ దారపుత్రాదులం
దగ వీక్షించుచు నస్మదీయులని లోనన్ భ్రాంతు లౌచుందురీ
దగువాత్సల్యము గల్గెనేన్ దొలఁగు మోహంబెల్లసర్వేశ్వరా. 77

మ. తనదేహంబున రోగముల్ వొడమి బాధల్ సేయఁగాఁగాలయా
పన గొంతయ్యెడు దారసంగమసుఖవ్యాపారసంసక్తిచే
తను నల్లఁగును గొంతకాల మిఁక నిద్రం గొంతకాలం బొగిన్
జనుచుండుం గుజనుండు నిన్ను నెఱుఁగం జాలండుసర్వేశ్వరా. 78

మ. తనకున్ సంపదగల్గినప్పుడె సమస్తం బైనభోగంబులన్
గనుచున్ బిమ్మట నర్థికోటికి స్వశక్త్యానుసారంబుగా
ధన మర్పించి వివేకశాలి పరతత్వజ్ఞానచింతాపరా
యణుఁడై నిన్ను మదిన్ భజించు శ్రుతివాక్యజ్ఞేయసర్వేశ్వరా.

మ. చదువుల్ నేర్చినవారికే యగు ప్రపంచజ్ఞానసంసిద్ధి భూ
తదయాదుల్ సదసద్వివేకమును తత్వధ్యానసంప్రాప్తియున్
బొదలున్ మర్త్యుఁడుశాస్త్రముల్ చదివితద్బోధంబుఁగాంచంగఁగో
విదుఁడై పిమ్మట మోక్షముం బొరయు సంవిద్వేద్యసర్వేశ్వరా.

మ. అనృతం బాడినవాఁడు పాపములచే నాక్రాంతుఁడై నారకం
బున ఘోరం బగుబాధలం బడ నగున్ మున్ ధర్మరాజంతవాఁ
డును గొంచెం బనృతంబుఁ బల్కుటనుదుష్టుల్ వొందునన్నారకం
బును దాఁ జూడక తీరదయ్యెఁ గరుణాంభోరాశి సర్వేశ్వరా. 81

మ. పరపత్నిన్ రమియింపఁగాఁ దలఁచెనే స్వప్రాణహానిన్ వెసం
బొరయన్ సింహబలుండు ద్రౌపదిపయిన్ మోహించి తొల్తన్ వృకో
దరుచేఁ దానును సోదరుల్ మడిసి రుద్దండప్రచండాహతుల్
గరముల్ మేనునఁ దాఁకి భక్తజనరక్షాదక్ష సర్వేశ్వరా. 82

మ. పరనిందం బొనరింపకుండి విషయవ్యాసక్తతన్ మాని ని
ర్భరతృష్ణన్ విడనాడి సత్యనియమప్రాప్తిం బ్రవర్తించి నీ
స్మరణధ్యానము లాచరించుచుఁ దపశ్చర్యావిఘ్నం దీర్చి దు
స్తరమోహాంబుధిఁ దాఁటెనే నతఁడు మోక్షంబొందు సర్వేశ్వరా.

మ. దురితాత్ముల్ రచియించుకృత్యములు సాధుశ్రేణికిన్ గష్టముం
బరగించుం దొలుతన్ మునీంద్రుఁ డగువిశ్వామిత్రుజన్నంబునన్
బొరి మారీచసుబాహుదైత్యకులజుల్ బుత్తెంచి రక్తంబునన్
దరిసంబుం బడవేయ బాధలు తటస్థం బయ్యె సర్వేశ్వరా. 84

మ. కులవిద్యాభ్యసనం బొనర్చి గురుభక్తుండై సదా బ్రహ్మవా
దులతో స్నేహ మొనర్చుచుండి పరవస్తుజ్ఞానముం బొంది ని
శ్చలు నస్తేయ మహింసయుం గలిగి విప్రాగ్ర్యాప్తతేజస్సము
జ్జ్వలు నిన్నున్ భజియించువాఁ డెనయుఁ గైవల్యంబు సర్వేశ్వరా.

మ. అల సౌదామనిపోలెఁ జంచలము దేహం బంచునూహించి ని
శ్చలచిత్తంబున నిన్ను నిల్పుచు నజస్రంబున్ భవద్ధ్యానమే
మెలమిం జేయుచునున్న మానవుఁడు దా నీలోకమందున్ సుఖం
బులఁ బ్రాపించి యనంతరంబునఁ గనున్ మోక్షంబు సర్వేశ్వరా.

మ. నిను సేవించినవాఁడు సర్వశుభముల్ నెక్కొంచు నుండున్ సదా
నిను భక్తిన్ నుతియించువాఁడు దురితానీకప్రముక్తుం డగున్

నిను ధ్యానించినవాఁడు సద్గతిఁ గనున్ నీవే సమస్తంబు మా
కొనఁగూర్పం దగువాఁడ వంచు మదిలో నూహింతు సర్వేశ్వరా.

## ప్రార్థన.

శా. మన్నొక్కండె యనేకభాండములుగా మారైనచందంబుగా
హేమొక్కండె యనేకభూషణములై యున్నట్టిచెల్వొందఁగా
నెన్నన్ నీ వొకరుండవే బహువపుర్భృందప్రవిష్టుండవై
యున్నావంచు నినున్ దలంతు మదిలో నుప్పొంగి సర్వేశ్వరా. 88

మ. అణువౌవస్తువుకంటె సత్యణువవై యంచన్మహారూపజృం
భణమౌవస్తువుకంటె నత్యురుతమభ్రాజిష్ణురూపంబవై
గణుతింపం దగియున్నని న్నెటుల నేఁ గాంతున్ యథాశక్తిగాఁ
బ్రణుతింతున్ నిను డెందమం దనిశమున్ రక్షించు సర్వేశ్వరా.

మ. ఫలముం గోరుచు యాగముల్ సలిపి యజ్వల్ స్వర్గభోగంబులిం
పలరం బొందుదు రద్ది గోరను భవద్ధ్యానంబుఁ గావించుజ్ఞా
నులు మోక్షంబును బొందుచుందు రది నేనుం గోరుచున్ నిన్నుని
శ్చలచిత్తంబున నిల్పి కొల్చెదను భాస్వద్ధామ సర్వేశ్వరా. 90

శా. నీ వొక్కండవె సర్వలోకములకున్ నిర్మాతవై వాని నెం
తేవాత్సల్యముతోడఁ బ్రోచుటకు సద్దీక్షన్ దగం బూనియు
న్నా వెల్లప్పుడు నెల్లచోటులను నిండన్ నిల్చి నీభక్తుఁడన్
గైవల్యంబు నొసంగు మయ్యదియె నేఁ గాంక్షింతు సర్వేశ్వరా.

మ. మును ప్రహ్లాదుఁడు వొందుకొందలములం బోఁగొట్టి తద్రక్షణం
బును గావించి దయావలోకనముచే మోక్షంబు నీ విచ్చినా

వని నీసత్కథ లెల్లలోకమున నే నాలించితింగాన నీ
న్ననుమానింపక కొల్చెదన్ మనుపు మయ్యా నన్నుసర్వేశ్వరా.

శా. నే నేదేశమునందు నుండినను నిన్నే నెమ్మదిన్ నమ్మి శ్రీ
పీనుల్ నీచరితంబులే నిరతమున్ వించుండఁగాఁ గోరె నీ
వే నిత్యుండవు నక్షరుండ వని సేవింతున్ సదా భక్తితో
దీనత్రాణపరాయణా మనుపుమా దీవించి సర్వేశ్వరా. 93

మ. నినుఁ బాంచాలి సభాంతరంబునను దండ్రీ లోకనాథా దయా
వనధీ బ్రోవు మనంగ విస్తృతము లౌవస్త్రంబులన్ నీవు క
ల్పనగావించి తదీయమానమును లీలం బ్రోచినా వందుచే
తను నిన్నార్తశరణ్యుఁగాఁ దలఁతుఁ జిత్తంబందు సర్వేశ్వరా. 94

మ. బహుపుణ్యంబులు గోరలేదు విపులైశ్వర్యంబులుం గోరలే
దిహసౌఖ్యంబును గోరలేదు మదిలో నెల్లప్పుడున్ నీయను
గ్రహమే గోరుచు నీదుసన్నుతి నొనర్పంబూని యున్నాఁడ ను
త్సహమొప్పన్ నను బ్రోవుమయ్య సకలాశాదాయిసర్వేశ్వరా.

మ. మదినెల్లప్పుడు నిన్నుఁ గొల్చుచును నీమాహాత్మ్యమున్ సన్నుతిం
చెద నీభక్తుఁడనై ప్రపత్తి మెయి నిన్ సేవింపఁగాఁ గోరుచుం
డెద నాయందు ననుగ్రహించి శుభదృష్టింజూచుచుంబ్రోవుమా
సదయాలోకన లోకరక్షణ సమంచద్దీక్ష సర్వేశ్వరా. 96

మ. ఘనసౌధాంతరశాయినైనను తుత్రిటత్కట్వంబునం బవ్వళిం
చిన నిద్రాసుఖ మొందు పడ్రిసములన్ జెన్నొందుశాల్యోదనం
బును భక్షించినఁ గానలోఁ గలఫలంబుల్ మెక్కినన్ క్షుత్ప్రశాం
తిని బొందున్ విభవం బిఁకేల నను నెంతే బ్రోవు సర్వేశ్వరా. 97

## అనుతాపము.

మ. తనకున్ విత్తము గల్గి యున్నపుడె మిత్రశ్రేష్ఠులున్ బంధులున్
దనసామీప్యముఁ జేరుచుందు రది శూన్యం బైనచో నొక్కఁడై
నను దన్నుం గదియంగ రాఁడు జలవంతం బైనవేళం గొలం
కునఁ బక్ష్యాదులు జేరినట్లుగను గన్గో నయ్యో సర్వేశ్వరా. 98

## గోష్ఠ్యుద్ఘుష్యప్రార్థన.

శా. నీ వెచ్చోటవసించినావో యనుచున్ నిన్ జూడఁగా మర్త్యులెం
తేవిశ్వాసముతో శ్రమం బెనయుచున్ దివ్యాలయంబుల్ మహా
గ్రావాగ్రంబులు పుణ్యభూములును దీర్ఘక్షేత్రముల్ జేరి రో
దేవా వారిహృదంతరాళములయందే యుంటి సర్వేశ్వరా. 99

మ. నిపుణుల్ గొందఱు మంత్రముల్ పలుకుచున్ నిష్ఠాగరిష్ఠాత్ములై
జపముల్ సేయఁగ నందుచేతఁ దమకున్ జ్ఞానోదయం బౌనటం
చెపుడున్ మౌనము నొందియుండ్రు సరియౌ నెవ్వారికిన్ జూడనీ
కృపచే జ్ఞానము గల్గునంచు మదిలోఁ గీర్తింతు సర్వేశ్వరా.100

## మంగళము.

శా. స్వామీ మంగళ మార్యసన్నుతజగత్ప్రాణప్రదా మంగళం
బౌ మీ కుజ్జ్వలతేజ మంగళము భక్తాపాదిసన్మంగళ
స్తోమా మంగళమయ్య మౌనిపటలీతోష్టూయమానప్రభా
భూమా మంగళమయ్య మీకు సతతంబున్ దేవసర్వేశ్వరా.101

## కవివిషయము.

మ. భువిలో నల్లమరాజవంశకలశాంభోరాశిపూర్ణేందుఁ డా
ర్యవరశ్లాఘితసచ్చరిత్రుఁ డగుసుబ్రహ్మణ్యసంజ్ఞాకస

త్కవికిఁ జిన్నమర్కుఁ సుతుండ నమరంగఁ రంగశాయ్యాఖ్యనో
కవి నే నీశతకంబు నీ కొసఁగితిం గైకొమ్ము సర్వేశ్వరా. 102

మ. ధరణీమండలి శాలివాహనశకాబ్దంబుల్ సముద్రాగ్నికుం
జరశీతాంశులచే గణింపఁబడఁగఁ జంచత్పరీధావివ
త్సరమందుం దగుమాఖశుద్ధప్రతిపద్ఘస్రంబునఁ బూర్తి యై
పరగెఁ నీశతకంబు సర్వభువనవ్యాప్తౌజ సర్వేశ్వరా. 103

సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

సర్వేశ్వరార్పణమస్తు.

V. M. R. Press.